లింగాలఘనపురంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య

తుగ్లక్‌ను తలపిస్తున్న రేవంత్‌రెడ్డి పాలన

మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య

లింగాలఘనపురం, డిసెంబర్ 10 : తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలను మార్చిన సీఎం రేవంత్‌రెడ్డి తుగ్లక్ పాలనను తలపిస్తున్నారని స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య విమర్శించారు. మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మంగళవారం ఆయన పూలాభిషేకం, పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఉద్యమ నేత కేసీఆర్ పాలనలోనే ప్రపంచ పటంలో తెలంగాణకు చోటు దక్కిందన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం 2009 నవంబర్ 29న దీక్షాదివస్ చేపట్టి దేశంలోని 33 పార్టీల మద్దతు కూడగట్టారని తెలిపారు. తద్వారా కేంద్ర ప్రభుత్వ మెడలు వంచి డిసెంబర్ 9న తెలంగాణపై ప్రకటన చేయించి దీక్షాదివస్ చేపట్టారని రాజయ్య గుర్తు చేశారు. సకల జనుల సాధించిన తెలంగాణ రాష్ట్ర అస్తిత్వం, రూపురేఖలను సీఎం రేవంత్‌రెడ్డి మార్చుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు ఉద్యమకారులు, మేధావులు కలిసి తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందిస్తే సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ తల్లి విగ్రహంగా మార్చారని విమర్శించారు. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని బీఆర్‌ఎస్ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సేవెల్లి సంపత్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బస్వగాని శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కరుణాకర్, అంతగల్ల రాంచందర్, ఉడుగుల భాగ్యలక్ష్మి, కడ్దూరి సోంరెడ్డి, ఎడ్ల రాజు, కేమిడి యాదగిరి, లింగాల సింధూ, గండి యాదగిరి, జానీమియా, గూటం రవి, దండిగ మహేశ్, గట్టగల్ల శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడాకారుడికి సన్మానం

శోభన్‌ను సన్మానిస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

పాలకుర్తి, డిసెంబర్ 10: మండలంలోని మల్లంపల్లి శివారు బీక్యానాయక్ పెద్ద తండాకు చెందిన గుగులోత్ శోభన్‌ను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సన్మానించారు. మంగళవారం దర్దేపల్లిలో శోభన్‌ను శాలువాతో సత్కరించారు. ఎర్రబెల్లి మాట్లాడుతూ ఆటల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ర్టానికి మంచిపేరు తీసుకురావాలని సూచించారు. చదువులో రాణిస్తూ ఆటల్లో ముందుండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు పోశాల వెంకన్న, గర్వందుల మల్లేశ్, దిండిగాల్ల వెంకన్న, పుర్మ రఘుపాల్‌రెడ్డి ఉన్నారు.

అనాథ శరణాయంలో దుప్పట్ల పంపిణీ

దేవరుప్పుల, డిసెంబర్ 10 : మండలంలోని సీతారాంపురం అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధులకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మంగళవారం దుప్పట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలికాలం నేపథ్యంలో వృద్ధుల కోసం వీటిని అదిస్తున్నామని తెలిపారు. ప్రతిఒక్కరూ సామాజిక సేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు బ్రహ్మచారి, గ్రామానికి చెందిన బస్వ మల్లేష్, బస్వ వెంకన్న, పైండ్ల రవి పాల్గొన్నారు

ఉద్యమకారుల ఆకాంక్షను సాధిద్దాం

మాట్లాడుతున్న ఐక్య వేదిక నాయకులు

దేవరుప్పుల, డిసెంబర్ 10: తెలంగాణ రాష్ట్ర సాధన పోరులో చురుగ్గా పాల్గొన్న ఉద్యమకారులకు ప్రాధాన్యతనివ్వాలని గోదుమల కుమారస్వామి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఉద్యమకారుల ఐక్య వేదిక రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ అన్ని మండలాల్లో ఉద్యమకారులు సమావేశమై తమ కార్యాచరణ రూపొందించి మరోమారు ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పులిగిల్ల యాకయ్య, రాంమూర్తి, జేరిపోతుల సాయిలు, మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, కుతాటి నర్సింహులు, సత్తయ్య, చింత రవి, గొడిశాల రాములు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
★I, BANDA RAJANI (Old Name) R/o H.No.31-3-806, Road No. 10/B, Parimila Colony, Near Waddepally Church, Hanumakonda District-506370 T.G. Changed my name as KOMATI RAJANI (New Name).
NTW-458

CHANGE OF NAME
★I, MOHAMMED HANEEFUDDIN S/o Late. MOHAMMED MUNEERUDDIN, R/o H.No: 16-11-451/44, Chinthal, Warangal, Warangal Dist. TG, My father name Changed from MUNEERUDDIN to Late. MOHAMMED MUNEERUDDIN for all purpose.
NTW-000

WANTED
jobs Apply Now!
★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై నిరసన వెల్లువ

- సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిపై బీఆర్‌ఎస్ శ్రేణుల ఆగ్రహం
- జిల్లాలో తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం

జనగామ చౌరస్తా, బచ్చన్నపేటలో తెలంగాణ తల్లి ఫ్లెక్సీ, విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కొడకండ్లలో తెలంగాణ తల్లి విగ్రహానికి శ్రేణుల పాలాభిషేకం

తరిగొప్పుల, నర్మెట మండల కేంద్రాల్లో తెలంగాణ తల్లి విగ్రహాలకు, రఘునాథపల్లిలో తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

జనగామ, డిసెంబర్ 10 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ తల్లి విగ్రహం మార్పుపై జిల్లా వ్యాప్తంగా బీఆర్‌ఎస్ శ్రేణులు, తెలంగాణవాదులు భగ్గుమన్నారు. తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసి పెద్దఎత్తున నిరసన తెలిపారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ ప్రభుత్వం మార్పు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ప్రతిష్టించడాన్ని నిరసిస్తూ మంగళవారం గులాబీ శ్రేణులు నిరసన తెలిపాయి. జనగామ నియోజకవర్గంలోని అన్నీ మండల్లాలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహాలు, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ చౌరస్తాలో తెలంగాణ తల్లి ఫ్లెక్సీకి బీఆర్‌ఎస్ శ్రేణులు క్షీరాభిషేకం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, బీఆర్‌ఎస్ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సాగిస్తున్న కక్షపూరిత చర్యలను ముక్తకంఠంతో ఖండించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నేత కేసీఆర్ రాష్ర్టాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తే, కాంగ్రెస్ సర్కారు కక్షపూరితంగా వ్యవహరిస్తూ నాశనం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మార్పు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని సచివాలయంలో ప్రతిష్టించడాన్ని యావత్తు తెలంగాణ నిరసిస్తున్నదని అన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.. అనే నినాదంతో ఉద్యమనేత కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేయడంతో ఆనాడు యూపీఏ ప్రభుత్వం దిగొచ్చిందని, 2009 డిసెంబర్ 9న ఆనాటి తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ ప్రారంభించిందని నాయకులు గుర్తు చేశారు. ఇది ఉద్యమాన్ని మలుపుతిప్పిన రోజు అని, స్వరాష్ట్ర సాకారానికి పునాది వేసిన రోజు అని అభివర్ణించారు. ప్రత్యేక తెలంగాణకు నాందిపడిన ఈ రోజును విజయ్ దివస్ గా జరుపుకొంటున్నామని చెప్పారు. సకలజనుల సమ్మతితో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలను కాంగ్రెస్ ప్రభుత్వం మార్చడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పసుల ఏబెల్, కౌన్సిలర్లు గాడిపెల్లి ప్రేమలతా రెడ్డి, పేర్ని స్వరూప, సమద్, గుర్రం భూలక్ష్మి నాగరాజు, జూకంటి శ్రీశైలం, దేవరాయి నాగరాజు, దయాకర్, నాయకులు ఉల్లెంగుల సందీప్, ధర్మపురి శ్రీనివాస్, మసియొద్దీన్, తిప్పారపు విజయ్ కుమార్, ఉడుగుల నర్సింహులు, మామిడాల రాజు, పంతులు ప్రభాకర్‌రావు, దేవునూరి సతీశ్, రాజు, సోమేశ్వర్, ఆకునూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

పాలకుర్తి : మండలంలోని దర్దేపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఉద్యమకారులకు తెలంగాణ తల్లి అంటే ఓ దేవత అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ తల్లిగా మార్చారని విమర్శించారు. దీనికి వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, ఎఫ్ఎస్‌సీఎస్ బ్యాంక్ చైర్మన్ బొబ్బల ఆశోక్‌రెడ్డి, నాయకులు ఎండీ మదార్, కారుపోతుల వేణు, జలగం ఆంజయ్య, కమ్మగాని నాగన్న, వీరమనేని సోమేశ్వర్‌రావు, కారుపోతుల వెంకటయ్య, పాలకుర్తి రాఘవరావు, కటారి పాపారావు, ఇమ్మడి ప్రకాశ్, పోశాల వెంకన్న, మురళీధర్ రావు, బానోత్ మహేందర్, లకావత్ సురేశ్, గర్వందుల మల్లేశ్, చింతకింది ఉపేందర్, కర్ర రవీందర్, ఘనపురం సురేశ్, ఎండీ అబ్బాస్‌అలీ పాల్గొన్నారు.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : మండలంలోని సీతారాంపురంలో తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, తీగల దయాకర్, బస్వ మల్లేశ్, ఏల సుందర్, చింత రవి, కొల్లూరు సోమయ్య, ధరావత్ రాంసింగ్, బస్వ వెంకన్న, గండిపల్లి యాకన్న, వంగ అర్జున్, పైండ్ల రవి, జోగు సోమనర్సయ్య, తాటిపల్లి మహేశ్, జేరిపోతుల సాయిలు, మదార్ పాషా, నగేశ్, శివ, అంబటి శ్రీశైలం, కాముని సత్తయ్య, హరీశ్, గుంటి కొమురయ్య, అంజయ్య, కాంటారి భాస్కర్, యాకూబ్ పాషా పాల్గొన్నారు.

కొడకండ్లలో..

కొడకండ్ల : మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సింది రామోజీ, జీసీసీ మాజీ చైర్మన్ గాంధీనాయక్, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్ రావు, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, నాయకులు చెంచు రాజిరెడ్డి జక్కుల విజయమ్మ, మసురం వెంకటనారాయణ, దేశగాని సతీష్, మంగ్యానాయక్, బాకీ లలిత, వెంకన్న నాయక్, నరేశ్‌నాయక్, బాబర్, షన్నా, లింగయ్య, అయిలమల్లు, రణదీర్ పాల్గొన్నారు.

నర్మెటలో..

నర్మెట : రాష్ట్ర సచివాలయం ఎదుట తెలంగాణ తల్లికి బదులు సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారని మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా మంగళవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు రామిని శివరాజ్, నాయకులు జాల కిషన్, జయరాంనాయక్, రామస్వామి, గ్రామ అధ్యక్షులు పండుగ మల్లేషం, జినుక రవి, భూక్యా జీవన్, కున్సోత్ సక్రు, వస్పరి రాజు, నాయకులు గుడికందుల నరహరి, మంకెన ఆగిరెడ్డి, బావండ్లపల్లి రాజు, చేర్యాల సత్యనారాయణ, రావుల నరేందర్, బెడుదం సుధాకర్, కొన్నె చంద్రయ్య, తుప్పుడు బిక్షపతి, కొంపెల్లి రాజు, శనిగరం నరేష్, గుండెటి రాజశేఖర్, కాల్వ శ్రీకాంత్, కుంటి రమేష్, కొన్నె సంపత్, బెల్లి కనకయ్య, గద్దల ఉపేందర్, బాస్కర్, బొట్టు నగేశ్, రామిని రాజు పాల్గొన్నారు.

రఘునాథపల్లిలో..

రఘునాథపల్లి : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పిలుపు మేరకు మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. మండల ఇన్‌చార్జి వై కుమార్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ద్రోహి రేవంత్‌రెడ్డి అన్నారు. నాడు సోనియాగాంధీని బలి దేవత అన్న రేవంత్‌రెడ్డి నేడు ఆమె పుట్టిన రోజు వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల కో-ఆర్డినేటర్ ముసిపట్ల విజయ్, నాయకులు బొంగు ఐలయ్య, కావాటి రాజయ్య, కొర్ర రాజేందర్ నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గడ్డం పరశురాములు, ఖిలాషాపూర్ గ్రామ అధ్యక్షుడు కావాట్టి యాదగిరి, గన్నోజు మధు, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి జోగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

తరిగొప్పులలో..

తరిగొప్పుల : మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు విస్మరించిన కాంగ్రెస్ నేతలు విగ్రహాలను మార్పు చేస్తున్నందుకు కాంగ్రెస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అధికార ప్రతినిధి చిలువేరు లింగం, జొన్నగాని సుదర్శన్‌గౌడ్, ముద్దసాని వెంకట్‌రెడ్డి, దామెర ప్రభుదాసు, చెన్నూరి సంజీవ, తాళ్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, వంగ రామరాజు, అంకం రాజారాం, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఉప్పలయ్య, నర్సింహులు, సత్తయ్య, రవీంద్రాచారి, మల్యాల సుధీర్ పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

బచ్చన్నపేట : మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, నాయకులు కొండి వెంకట్‌రెడ్డి, కనకయ్యగౌడ్, వేణుగోపాల్, రాజు గౌడ్, అజీమ్, గోవర్దన్‌రెడ్డి, జిద్ది రాంరెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లారెడ్డి, అజామ్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

ఠాణాను సందర్శించిన డీసీపీ

తరిగొప్పుల, డిసెంబర్10: మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం జనగామ డీసీపీ రాజ మహేంద్రనాయక్ తనిఖీ చేశారు. పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. డీసీపీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలన్నారు. కేసులు పెండింగ్ లేకుండా పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో గస్తీలు పెంచడంతో ప్రజలు 100 నంబర్‌పై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. గంజాయి, గుట్కా నియంత్రణపై పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ పార్థసారథి, సీఐ అబ్బయ్య, ఎస్సైలు శ్రీదేవి, ఏఎస్సై రాజయ్య పాల్గొన్నారు.

ఠాణాను పరిశీలిస్తున్న రాజమహేంద్రనాయక్

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దృష్టి : కలెక్టర్

సమావేశంలో మాట్లాడుతున్న షేక్ రిజ్వాన్ బాషా

జనగామ చౌరస్తా, డిసెంబర్ 10 : ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుకుంటున్న విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్‌హాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్‌తో కలిసి ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాలు, గురుకులాలపై సమీక్ష నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బీసీ వసతి గృహాలు 16, ఎంజేపీలు 8, ఎస్సీ వసతి గృహాలు 17, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్స్ 5, ఎస్టీ వసతి గృహాలు 10, కేజీబీవీలు 12, మోడల్ స్కూల్స్ 6, అర్బర్ రెసిడెన్షియల్ 1, మైనార్టీ రెసిడెన్షియల్స్ 3 కలిపి మొత్తంగా 66 విద్యా సంస్థల్లో 12,940 మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వీటిలో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. దీని కోసం ప్రత్యేక యాక్షన్ ప్లాన్ రూపొందించుకోవాలని అధికారులను కోరారు. స్పెషల్ క్యాంపెయిన్‌లో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు చేయాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల కోసం పిడియాట్రిషియన్‌తో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయాలన్నారు. పదోవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ప్రతిభకనబర్చేలా నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతుల్లో అన్ని సబ్జెక్టులను అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. ఈ సమావేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖ అధికారులు రవిందర్, విక్రమ్, ఫ్లోరెన్స్, పీఆర్ ఈఈ శ్రీనివాసరావు, మిషన్ భగీరథ ఈఈ శ్రీకాంత్, డీఎంహెచ్‌వో డాక్టర్ మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

రడపాక ఆరోగ్యంకు బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 10 : డివిజన్ కేంద్రానికి చెందిన రడపాక ఆరోగ్యం బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డును అందుకున్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన 40వ జాతీయ దళిత సాహిత్య అకాడమీ వార్షికోత్సవంలో అకాడమీ జాతీయ అధ్యక్షుడు ఎన్ సుమనాక్షర్, దక్షిణ రాష్ట్రాల ఇన్‌చార్జి జితేందర్ చేతుల మీదుగా అంబేద్కర్ జాతీయ అవార్డును అందుకున్నట్లు శ్రమశక్తి అవార్డు గ్రహీత రడపాక ఆరోగ్యం తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల వారికి అవార్డులు అందించగా తెలంగాణ నుంచి తనకు లభించడం సంతోషంగా ఉందన్నారు. దళిత బహుజనుల పక్షాన పోరాటం చేస్తూ వారికి అండగా ఉంటానని ఆయన అన్నారు.


అవార్డు అందుకుంటున్న రడపాక ఆరోగ్యం

బాలికపై లైంగిక దాడి

బచ్చన్నపేట, డిసెంబర్10 : బాలికపై లైంగిక దాడి జరిగిన ఘటన మండల కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై హమీద్ తెలిపిన వివరాల ప్రకారం.. బచ్చన్నపేట మండలానికి చెందిన బాలికను జిల్లా కేంద్రంలోని బాణాపురం ప్రాంతానికి చెందిన కొండ రాజు మంగళవారం మాయమాటలు చెప్పి బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు రాజుపై కేసు నమోదు చేసి రిమాండ్ పంపినట్లు ఎస్సై తెలిపారు.

రజక వృత్తిదారుల సంఘం మండల కార్యవర్గం

రజక వృత్తిదారుల సంఘం మండల కమిటీ ఎన్నిక

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 10 : రజక వృత్తిదారుల సంఘం మండల కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా అక్కనపల్లి ఆంజనేయులు, అధ్యక్షుడిగా పొన్న రమేశ్, ప్రధాన కార్యదర్శిగా పోరాస పద్మాకర్, ఉపాధ్యక్షులుగా శనగరపు కృష్ణమూర్తి, లొంక రమేశ్, కోశాధికారిగా పొన్న సత్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా అక్కనపల్లి సత్తయ్య, బుశెట్టి సురేశ్, మచ్చ భిక్షపతి, కమిటీ సభ్యులుగా చిట్యాల కుమార్, పొన్న నాగరాజు, అక్కనపల్లి యాదగిరి, అక్కనపల్లి ఉప్పలయ్య, పొన్న చందు, కేశరాజు రాజు, చెన్నూరు సత్తయ్య, సలహాదారులుగా ఉల్లెంగుల కుమారస్వామి, మాజీ ఎంపీటీసీ నాగరాజు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మైలారం వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు పొన్న బిక్షపతి,పొన్న శ్రీనివాస్, మునుకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

లింగాలఘనపురం, డిసెంబర్ 10 : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి పుట్టిన ఊరుకు, జిల్లాకు పేరు తీసుకురావాలని తహసీల్దార్ రవీందర్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్‌స్కూల్ మైదానంలో మంగళవారం మండల స్థాయి సీఎం కప్ క్రీడాపోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక వికాసం కలుగుతుందన్నారు. ప్రతిభ చూపిన వారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, ఎంపీవో రఘురామకృష్ణ, ఎంఈవో విష్ణుమూర్తి, సూపరింటెండెంట్ సీతారాం నాయుడు, ఫిజికల్ డైరెక్టర్లు కిష్టయ్య, గోర్‌సింగ్, ఇంద్రసేనారెడ్డి, అశోక్, సంజీవ పాల్గొన్నారు.

మండల స్థాయిలో నిలిచిన జట్లు

మండల స్థాయి కబడ్డీ పోటీల్లో బాలుర విభాగంలో లింగాలఘనపురం ప్రథమ, కుందారం జట్టు ద్వితీయంలో నిలిచింది. వాలీబాల్‌లో పటేలుగూడెం ప్రథమ, చీటూరు ద్వితీయ, ఖోఖోలో కుందారం ప్రథమ, లింగాలఘనపురం ద్వితీయ స్థానంలో నిలిచాయి. బాలికల కబడ్డీ పోటీల్లో నవాబుపేట ప్రథమ, నెల్లుట్ల ద్వితీయ, వాలీబాల్‌లో లింగాలఘనపురం ప్రథమ, ఖోఖోలో బండ్లగూడెం ప్రథమ, నవాబుపేట ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. ఈ నెల 16 నుంచి 20 వరకు జనగామలో జరిగే జిల్లా స్థాయి పోటీలో ఈ జట్లు పాల్గొననున్నాయి.

దేవరుప్పులలో..

దేవరుప్పుల : మండల కేంద్రంలోని సాయి ప్రశాంతి విద్యానికేతన్‌లో మంగళవారం సీఎం కప్ క్రీడలను ఎంపీడీవో లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల వారికి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, మండల విద్యాశాఖాధికారి కళావతి, ఎస్సై సృజన్‌కుమార్, స్కూల్ కరెస్పాండెంట్ తోటకూరి పాండు కృష్ణ, ప్రిన్సిపాల్ స్వప్న పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్‌లో..

స్టేషన్‌ఘన్‌పూర్ : క్రీడలతో విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని డీపీవో స్వరూపారాణి అన్నారు. మంగళవారం స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎంపీడీవో విజయశ్రీ అధ్యక్షతన జడ్పీ హైస్కూల్ లో నిర్వహించిన ఆటల పోటీల్లో ఆమె మాట్లాడారు. క్రీడలతో మానసిక వికాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో డీఎస్ వెంకన్న, కబడ్డీ అసోసియేషన్ జిల్లా చైర్మన్ పోగుల సారంగపాణి, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, సీఐ వేణు, మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు, అంబటి కిషన్ రాజు, ఫిజికల్ డైరెక్టర్లు కొండ రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నా రు. ఇదిలా ఉండగా క్రీడాకారులకు సరైన సౌకర్యాలు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

ప్రభుత్వ భూములను కబ్జాచేస్తే చర్యలు

బచ్చన్నపేట, డిసెంబర్ 10 : ప్రభుత్వ భూములను కబ్జాచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ప్రకాశ్‌రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంజయ్యనగర్ సర్వే నంబర్ 80, 81లోని ప్రభుత్వ భూమిలో కొందరు ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారని ఫిర్యాదులు రావడంతో ఆయన పరిశీలించారు. ప్రకాశ్‌రావు మాట్లాడుతూ ప్రభుత్వభూమిలో ఎలాంటి నిర్మాణాలు చేయొద్దన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాస్, సిబ్బంది కనకయ్య పాల్గొన్నారు.

రిత్విక్ జన్మదిన వేడుకలకు హాజరైన మాజీ మంత్రి ఎర్రబెల్లి

రిత్విక్‌గౌడ్‌కు ప్రముఖుల ఆశీర్వాదం

దేవరుప్పుల, డిసెంబర్ 10: బీఆర్ఎస్ నాయకుడు శ్రీకాంత్ గౌడ్ తమ్ముడి కుమారుడు రిత్విక్ గౌడ్ మొదటి జన్మదిన వేడుకలు స్థానిక నక్షత్రా గార్డెన్‌లో మంగళవారం నిర్వహించారు. వేడుకలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతోపాటు పలువురు ప్రముఖులు హాజరై బాలుడిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, కళాకారుడు ఏపూరి సోమన్న హాజరై రిత్విక్ గౌడ్‌ను ఆశీర్వదించారు.

యూటీఎఫ్ జిల్లా కోశాధికారిగా శ్రీనివాస్

స్టేషన్ ఘన్‌పూర్, డిసెంబర్ 10 : ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటీఎఫ్) జిల్లా కోశాధికారిగా చిక్కుడు శ్రీనివాస్ ఎన్నికయ్యారని జిల్లా ఎన్నికల అధికారి, రాష్ట్ర కార్యదర్శి రంజిత్‌కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 8న జిల్లా కేంద్రంలో జరిగిన సంఘం జిల్లా మహాసభల్లో ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. మండలంలోని ఇందిరానగర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా ఉన్న చిక్కుడు శ్రీనివాస్ రెండేళ్ల పదవిలో కొనసాగుతారని తెలిపారు.

ఎమ్మెల్యే నిర్లక్ష్యంతోనే పూర్తవని రిజర్వాయర్లు

పాలకుర్తి, డిసెంబర్ 10: పాలకుర్తి, చెన్నూరు రిజర్వాయర్ల పూర్తిలో జాప్యానికి కారణం ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ల కోసం ఒత్తిడి చేయడమేనని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అరుట్ల దశమంతరెడ్డి ఆరోపించారు. మంగళవారం చెన్నూరు రిజర్వాయర్‌ను ఆయన పరిశీలించారు. దశమంతరెడ్డి మాట్లాడుతూ చెన్నూరు, పాలకుర్తి, ఉప్పుగల్లు రిజర్వాయర్లకు మొదట రూ.370 కోట్లు కేటాయించినా రీడిజైన్ పేరుతో రూ.420 కోట్లకు పెంచారన్నారు. నిధులు పెంచినా పనుల్లో ఆలస్యం ఎందుకు జరుగుతుందో తెలుపాలని అధికార పార్టీ నేతలను ఆయన నిలదీశారు. అసెంబ్లీలో రిజర్వాయర్ల ప్రస్తావన తీసుకొచ్చిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పెరిగిన జీఎస్టీని సాకుగా చూపిస్తూ రూ.620 కోట్లకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లపై వాటి కంపెనీలపై విజిలెన్స్ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లేగ రాంమోహన్‌రెడ్డి, సౌడ రమేశ్, శివరాజు, దొంగరి మహేందర్, మోడపెల్లి సోమన్న, దుంపల సంపత్, కమ్మగాని శ్రీకాంత్, రామారావు, పూసల శ్రీమాన్, ఉపేందర్ పాల్గొన్నారు.

జఫర్‌గఢ్‌లో మహిళ అదృశ్యం

జఫర్‌గఢ్, డిసెంబర్ 10 : మండల కేంద్రానికి చెందిన సముద్రాల లక్ష్మి(45) నాలుగు రోజుల నుంచి కనబడుట లేదు. ఎస్సై రామ్‌చరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన లక్ష్మి నాలుగు రోజుల క్రితం వరంగల్ కు బస్సులో వెళ్లింది. ఇంతవరకూ తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు బంధువుల, తెలిసిన వారి ఇండ్లలో వెతికినా ఆచూకి దొరకలేదన్నారు. లక్ష్మి భర్త సముద్రాల సాంబయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు.